సాక్షి ఆదిలాబాద్

ఆదివారం । 16 । జూన్ । 2024



కలెక్టర్‌కు సీఈసీ ప్రశంస

2024 పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించిన కలెక్టర్ రాజర్షి షాను కేంద్ర ఎన్నికల సంఘం ప్రశంసించింది. 10లో ▸



పశుగ్రాసమే జీవనోపాధి

మూగజీవాల ఆకలి తీర్చే పశుగ్రాసమే వారికి జీవనోపాధిగా మారింది. ఏళ్లుగా విక్రయిస్తూ ప్రధాన వృత్తిగా మార్చుకున్నారు. 9లో ▸

గరిష్టం/కనిష్టం
37.0/27.0

వాతావరణం

ఆకాశం మేఘావృతమై ఉంటుంది. పలుచోట్ల ఈదురుగాలులతో కూడిన మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. గాలిలో తేమశాతం పెరగనుంది.

నాన్న.. ఓ భరోసా



- ప్రోత్సహిస్తూ.. ముందుకు నడిపిస్తూ
- లక్ష్యసాధనలో వెన్నంటి నిలుస్తూ..
- విజయతీరాలకు చేర్చడంలో ఆ కృషి మరువలేం
- కలెక్టర్, ఐటీడీఏ పీవోల మనోగతం

కైలాస్‌నగర్: నాన్న.. ప్రతీ వ్యక్తి జీవితంలో ఒక భరోసా, ధైర్యం. బిడ్డల లక్ష్యాలు సాధించడంలో ఆయన పాత్ర అనిర్వచనీయం. అనునిత్యం అందించే ఆ ప్రోత్సాహం చిరస్మరణీయం. అందుకే నాన్న రియల్ హీరో అంటున్నారు జిల్లా బాస్‌తో పాటు ఐటీడీఏ పీవో. చదువు ప్రాధాన్యతను వివరించి క్రమశిక్షణతో కూడిన జీవితం నేర్పించారని.. ఇష్టమైన రంగాన్ని ఎంచుకునేలా స్వేచ్ఛనందించారని.. వారి మార్గనిర్దేశనంతోనే తాము ఐఏఎస్‌లుగా ఎంపికై ప్రజాసేవ చేస్తున్నామని.. ఇందుకు తామెంతో గర్వపడుతున్నామని కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా అంటున్నారు. పిల్లల జీవితంలో నాన్న.. ఓ భరోసా అని, ఆయన సూచనలు, సలహాలు పాటిస్తూ ముందుకు సాగితే తప్పకుండా జీవితంలో ఉన్నతంగా ఎదగవచ్చని చెబుతున్నారు. నేడు ఫాదర్స్‌డే సందర్భంగా తమ తండ్రితో ఉన్న అనుబంధాన్ని ఆవిష్కరించారు ఇలా..

లక్ష్యాన్ని మరువవద్దన్నారు..

• రాజర్షి షా, కలెక్టర్



తండ్రి భీమాల్ కుమార్ షాతో కలెక్టర్ రాజర్షి షా

మాది బిహార్‌లోని పర్‌బాగ్‌గంజ్ గ్రామం. నాన్న భీమల్‌కుమార్ షా. చార్టెడ్ అకౌంటెంట్. నా చిన్నతనంలో నాన్న సాధారణ జీవితం గడిపే వ్యక్తి. ఆర్థిక పరిస్థితి అంతంతే. చదువు ప్రాధాన్యత గుర్తించిన ఆయన ఆ రోజుల్లోనే సీఏ చదివి కలకత్తాలోని కంపెనీల్లో పనిచేశారు. ఆర్థికంగా మంచి పొజిషన్‌లో ఉన్నప్పటికీ మా చదువుల కోసమే రాజస్తాన్ రాష్ట్రం జైపూర్‌కు మఖాం మార్చారు. చిన్నతనం నుంచే క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని నేర్పించారు. డబ్బంటే ఆయనకు ఎలాంటి వ్యామోహం లేదు. జైపూర్‌కు వచ్చిన పదేళ్ల వరకు అద్దె ఇంటిలో నివసించడమే ఇందుకు నిదర్శనం. ఐఐటీ కాన్పూర్‌లో అడ్మిషన్ సమయంలో నాతో పాటే వచ్చారు. ఆ తర్వాత నేను ఎలా చదువుతున్నా.. స్నేహితులు, టీచర్స్‌తో ఎలా ఉంటున్నా.. ఏమైనా ఇబ్బందులు పడుతున్నానా.. అంటూ ఎప్పటికప్పుడు ఆరా తీసేవారు. థర్డ్ ఇయర్‌లో ఉండగా అక్కడే చదివి ఐఏఎస్‌లుగా రాణిస్తున్న పలువురు వచ్చి కెరీర్‌గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. నేనూ ఐఏఎస్ అవ్వాలనుకుంటున్నానని నాన్నకు చెప్పా. వెంటనే ఓకే అన్నారు. లక్ష్యాన్ని మరువకుండా సాధించాలని ప్రోత్సహించారు. సివిల్స్‌కు సన్నద్ధమైన సమయంలో రెండు సార్లు రానప్పటికీ నాన్న వెనుకడుగు వేయకుండా, ఆర్థికంగా భారమైన శిక్షణ ఇప్పించారు. మూడో ప్రయత్నంలో ఇండియన్ రైల్వే అకౌంటెంట్ సర్వీస్‌కు ఎంపిక కావడంతో ఎంతో సంతోషించారు. నాల్గో ప్రయత్నంలో ఐఏఎస్ సాధించాక నాన్న కళ్లలోని ఆనందాన్ని మాటల్లో చెప్పలేం. నాన్న కలను నిజం చేయడం సంతోషంగా ఉంది. శిక్షణ సమయంలో నిత్యం ఫోన్ చేసి యోగక్షేమాలు తెలుసుకునేవారు. ఓ సారి అనారోగ్యానికి గురైతే ఢిల్లీకి వచ్చి నా వద్దే ఉండటం నేనెప్పటికీ మర్చిపోను. నాన్న అందించిన స్ఫూర్తి, ప్రోత్సాహంతోనే నేను ఈ స్థాయిలో ఉన్నాను. నాన్నతో ఉన్న అనుబంధాన్ని మాటల్లో వర్ణించలేను.

నా విజయంలో నాన్నే కీలకం

• ఖుష్బూ గుప్తా, ఐటీడీఏ పీవో



తల్లిదండ్రులతో ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా

పిల్లల ఉన్నతిలో తండ్రి పాత్ర ఎంతో కీలకం. నా జీవితంలోనూ నాన్నదే కీ రోల్. మాది పంజాబ్ రాష్ట్రంలోని బర్నోలా గ్రామం. నాన్న బిపిన్ గుప్తా. మెడికల్ ప్రాక్టీసనర్. జీవితంలో ఎదిగేందుకు చదువే కీలకమని భావించిన ఆయన ఉన్నతంగా రాణించేలా నన్ను అనునిత్యం ప్రోత్సహించారు. బాల్యం నుంచి ఉన్నత చదువుల దాకా అన్ని విధాలుగా అండగా నిలిచారు. లక్ష్యాన్ని ఎంచుకోవడంలో నాకు పూర్తి స్వేచ్ఛనిచ్చారు. సివిల్స్ తొలి ప్రయత్నంలో విజయం సాధించకలేకపోయా. నిరాశకు గురైన నన్ను వెన్నుతట్టి ప్రోత్సహించారు. లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాల్సిన తీరుపై మార్గనిర్దేశనం చేశారు. ఆ ప్రోత్సాహంతోనే రెండో ప్రయత్నంలో ఐఏఎస్‌గా ఎంపికయ్యా. నా సోదరుడు కూడా సివిల్ సర్వీస్ అధికారే. నాన్న పడిన కష్టం మాకు తెలియనీయకుండా ఉన్నతంగా ఎదిగేలా ప్రోత్సహించారు. అందుకే ఆయనంటే మాకెంతో ఇష్టం.

లోగుట్టు చెరిపేస్తున్నారు..!

- అసైన్డ్ భూమిలోని ప్లాట్లకు ఎల్ఆర్ఎస్
- ప్రక్రియ పూర్తయితే ఇక సక్రమమే
- ఎన్‌వోసీ లేకున్నా క్రమబద్ధీకరణ
- బల్దియా తీరుపై విమర్శలు



ఆదిలాబాద్ మున్సిపల్ కార్యాలయం

సాక్షి,ఆదిలాబాద్: నేరానికి పాల్పడ్డ వ్యక్తి పోలీసులకు చిక్కకుండా ఉండేందుకు సంఘటన స్థలంలో ఆనవాళ్లను చెరిపేయడం చూస్తుంటాం.. తద్వారా ఆ కేసు నుంచి బయటపడేందుకు ప్రయత్నాలు చేస్తారు. ఇప్పుడు ఈ విషయం ఎందుకు ఉదహరించాల్సి వస్తుందంటే అసైన్డ్ భూమిలోని ప్లాట్లను సక్రమం చేసుకునేందుకు అక్రమార్కులు అడ్డదారులు తొక్కుతున్నారు. ఎల్ఆర్ఎస్ ద్వారా క్రమబద్ధీకరించుకొని అసైన్డ్ భూమి ఆనవాళ్లను తుడ్చేసేయత్నం జరుగుతుంది. ప్రభుత్వ వ్యవస్థల్లోని లోపాలను ఉపయోగించుకుని విలువైన స్థలాన్ని చట్ట ప్రకారమే తమ ఆధీనంలోకి తెచ్చుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఎల్ఆర్ఎస్ చేసేస్తున్నారు...

మావల మండలంలోని బట్టి సావర్గాం 72/3 సర్వే నంబర్‌లో ఎల్ఐసీ ఏజెంట్స్ హౌసింగ్ కాలనీ పేరిట పదెకరాల విస్తీర్ణంలో ఉన్న అసైన్డ్ భూమిలో అక్రమ పద్ధతిలో లేఅవుట్ చేసిన విషయం తెలిసిందే. ఈ లేఅవుట్‌లో వందకు పైగా ప్లాట్లు ఉన్నాయి. కాగా ఈ స్థలం ఆదిలాబాద్ పట్టణ పరిధిలోకి రావడంతో ప్లాట్ల యజమానులు కుయుక్తులకు పాల్పడుతున్నారు. మున్సిపాలిటీలో లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్) కు దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటికీ రెండు దరఖాస్తులకు సంబంధించి ఎల్ఆర్ఎస్ పూర్తి చేయడం ద్వారా ఆదిలాబాద్ మున్సిపాలిటీలోని పట్టణ ప్రణాళిక విభాగం వాటిని క్రమబద్ధీకరించింది. ఈ రెండు దరఖాస్తులను ఎల్ఆర్ఎస్ చేసిన తర్వాత వాటిని ఎలా క్రమబద్ధీకరిస్తారనే విమర్శలు పెద్ద ఎత్తున రావడంతో ప్రస్తుతం 50కి పైగా దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టారు. కొద్ది రోజుల తర్వాత మిగతా వాటిని కూడా రెగ్యులరైజ్ చేసే అవకాశాలు ఉన్నాయి. ఇదిలా ఉంటే ఎల్ఆర్ఎస్ చేసేందుకు రూ.లక్షలు చేతులు మారాయన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

చేయాల్సింది ఇలా..

సాధారణ వ్యక్తి మున్సిపాలిటీలో ఓ స్థలానికి సంబంధించి ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకుంటే దాని పరిశీలనలో ప్రధానంగా అధికారులు లింక్ డాక్యుమెంట్‌ను పరిగణలోకి తీసుకుంటారు. తద్వారా అసలు ఆ భూమి ఏ రకమైంది.. అది ఎందరి చేతులు మారాయి.. ప్రస్తుతం తన ఆధీనంలో ఉందని చెబుతున్న దరఖాస్తుదారుడికి దానిపై సంపూర్ణ హక్కులు ఉన్నాయా.. అనేది పరిశీలిస్తారు. అంతేకాకుండా ఆ సైట్‌ను విజిట్ చేసి కరెక్టేనా కాదా అన్నది చూస్తారు. అలాంటప్పుడు బట్టిసావర్గాంలోని 72/3 సర్వే నంబర్‌లోని అసైన్డ్ భూమిలోని ప్లాట్లను క్రమబద్ధీకరించే విషయంలో మున్సిపల్ అధికారులు లింక్ డాక్యుమెంట్‌ను పరిగణలోకి తీసుకోవడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. లోపాయికారికంగా ఏదైనా ఒప్పందం చేసుకుని మున్సిపల్ ఆఫీసర్లు ఇలా క్రమబద్ధీకరిస్తున్నారా.. అనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.

ఎన్‌వోసీ లేకుండానే..

నిరుపేదలకు జీవనోపాధి కోసం దశాబ్దాల క్రితం ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వం వారికి సాగు కోసం భూమిని పంచింది. అది ఎవరి పేరిట ఇస్తున్నారో అతడి పేరుపై అసైని చేసింది. ఇలా వేల ఎకరాలను ప్రభుత్వం ఇచ్చింది. 1954 సంవత్సరానికి ముందు ఆ భూమి అసైని చేసి ఉంటే ప్రభుత్వం అలాంటి భూములకు నిరభ్యంతరణ పత్రం (ఎన్‌వోసీ) ఇచ్చారు. ఈ ఎన్‌వోసీల ఆధారంగానే పలువురు అసైనీలు తమ పేరిట ఉన్న భూములను ఇతరులకు విక్రయించడం, ఆ భూములు వ్యవసాయానికి మించి ఇతర అవసరాలకు మళ్లించడం అనేది జరుగుతూ వస్తున్నాయి. అయితే బట్టిసావర్గాంలోని 72/3 సర్వేనంబర్‌లోని అసైన్డ్ భూమికి ప్రభుత్వం గతంలో ఎన్‌వోసీ ఇచ్చి ఆ తర్వాత రద్దు చేసింది. అక్రమార్కులు దీన్నే లొసుగుగా చేసుకున్నారు. గతంలో ఇచ్చిన ఎన్‌వోసీని చూపిస్తూ రద్దు జరిగిన విషయాన్ని కప్పిపుచ్చుతున్నారు. అయితే ఈ విషయంలో ఫిర్యాదులు వెల్లువెత్తినప్పుడు పరిశీలన చేయాల్సిన రెవెన్యూ శాఖ మిన్నకుండటం, ఎలాంటి లింక్ డాక్యుమెంట్ లేకుండానే రిజిస్ట్రేషన్లు జరిగిపోవడం, ఆ డాక్యుమెంట్ల ఆధారంగా తాము ఎల్ఆర్ఎస్ చేస్తున్నామని మున్సిపల్ అధికారులు చెప్పడం.. ఇలా తలా పాపం.. తిలా పిడికెడు.. అన్నట్లుగా మొత్తం మీద అసైన్డ్ భూములను అన్యాక్రాంతం చేయడంలో అన్ని వ్యవస్థలు అక్రమార్కులకు వెన్నుదన్నుగా నిలుస్తున్నాయనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

రెవెన్యూ నుంచి అభ్యంతరం రాలేదు..



బట్టిసావర్గాంలోని 72/3 సర్వే నంబర్ ప్లాట్లకు సంబంధించి ఎల్ఆర్ఎస్ కోసం వచ్చిన దరఖాస్తు ప్రక్రియలో రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌ను పరిగణలోకి తీసుకొని క్రమబద్ధీకరణ చేస్తున్నాం. రెవెన్యూ నుంచి ఎలాంటి అభ్యంతరం వ్యక్తం కాలేదు.
– ఖమర్ హైమద్, మున్సిపల్ కమిషనర్, ఆదిలాబాద్

ఎట్టకేలకు పదోన్నతుల వెబ్‌ఆప్షన్ ప్రక్రియ

ఆదిలాబాద్‌టౌన్: రెండు మూడు రోజులుగా ఉపాధ్యాయుల పదోన్నతులకు సంబంధించి వెబ్ ఆప్షన్ల కోసం ఎదురుచూస్తున్న టీచర్లకు నిరీక్షణ తప్పింది. ఎట్టకేలకు శనివారంసాయంత్రం వెబ్‌ఆప్షన్‌కు రాష్ట్ర విద్యాశాఖ అవకాశం కల్పించింది. దీంతో ఎస్జీటీ క్యాడర్ ఉపాధ్యాయులు పదోన్నతుల కోసం ఆన్‌లైన్‌లో వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. జిల్లాలో 480 ఖాళీలు ఉన్నట్లు విద్యాశాఖ అధికారులు గుర్తించారు. ఇందులో 436 మంది ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు పదోన్నతులు లభించనున్నాయి. కాగా ఇటీవల అప్‌గ్రేడ్ అయిన భాషాపండిత, పీఈటీ పోస్టులు 246 ఉండగా, ఇది వరకు పదోన్నతుల కోసం 238 ఖాళీలను గుర్తించినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. పదోన్నతులకు సంబంధించి పలువురు ఉపాధ్యాయులకు అర్హత లేకపోవడంతో 41 పోస్టులు ఖాళీగా మిగలనున్నాయి. సోమవారం పదోన్నతులకు సంబంధించి ఉత్తర్వులు వెలబడే అవకాశం ఉంది. కాగా పలు పాఠశాలల ఉపాధ్యాయులు తమ పాఠశాలలకు పోస్టులు కేటాయించాలని డీఈవోకు విన్నవించారు.



వెబ్‌ఆప్షన్ ఇస్తున్న ఉపాధ్యాయులు

బడీడు పిల్లలను పనిలో పెట్టుకోవద్దు



వివరాలు తెలుసుకుంటున్న అధికారులు

ఇచ్చోడ: బడీడు పిల్లలను పనిలో పెట్టుకో వద్దని, నిబంధనలు అతిక్రమిస్తే చట్ట రీత్యా చర్యలు తప్పవని జిల్లా కార్మికశాఖ అధికారులు జగదీశ్వర్‌రెడ్డి, వినోద్, రాజ లింగం అన్నారు. మండల కేంద్రంలో బాలలహక్కుల పరిరక్షణ జిల్లా అధికారి రాజేంద్రప్రసాద్‌తో కలిసి పలు వ్యాపార సంస్థల్లో శనివారం తనిఖీలు చేపట్టారు. ఎనిమిది మంది బడీడు పిల్లలను గుర్తించి బడిలో చేర్పించారు. 18 ఏళ్లలోపు పిల్లల ను పనిలో పెట్టుకోవద్దన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉమారా ణి, సోషల్‌వర్కర్ రవికాంత్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పంపిణీ గడువు పెంపు

కైలాస్‌నగర్: ప్రజా పంపిణీ ద్వారా అందించే రేషన్ బియ్యం పంపిణీ గడువు ఈ నెల 17వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి టి.కిరణ్ కుమార్ ప్రకటనలో తెలిపారు. ప్రతీ నెల 15వ తేదీ వరకు పంపిణీ చేస్తుండగా ఈ సారి మరో రెండు రోజులు గడువు పొడిగించినట్లు తెలిపారు. కార్డుదారులు విషయాన్ని గమనించి బియ్యం పొందాలని సూచించారు.

అర్హులకే పదోన్నతులు కల్పించాలి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఆదిలాబాద్‌టౌన్: సీనియారిటీ జాబితాలో అర్హతలేని ఉపాధ్యాయులను తొలగించి అర్హులైన వారికి పదోన్నతి కల్పించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు స్వామి, అశోక్ పేర్కొన్నారు. ఈ మేరకు డీఈవో కార్యాలయ సూపరింటెండెంట్ మధుసూదన్ రెడ్డికి శనివారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖాళీల జాబితా రూపొందించే క్రమంలో ఉపాధ్యాయులు అవసరమున్న పాఠశాలలు కాకుండా విద్యార్థుల సంఖ్యను మాత్రమే పరిగణలోకి తీసుకున్నారని పేర్కొన్నారు. దీంతో అవసరం ఉన్న పాఠశాలలకు ఉపాధ్యాయుల కేటాయింపు తగ్గిందన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వెంకట్ ఉన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్టు



విత్తన దుకాణాన్ని తనిఖీ చేస్తున్న పుల్లయ్య

బోథ్: నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్టు నమోదు చేస్తామని జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య అన్నారు. మండల కేంద్రంలోని విత్తన, ఎరువుల దుకాణాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు తప్పకుండా రశీదు ఇవ్వాలన్నారు. అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఏడీఏ శ్రీధర్ స్వామి, ఏవో రమేశ్‌కుమార్, ఏఈవో శ్యామ్‌సుందర్‌రెడ్డి, సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.

క్లుప్తంగా

లైన్‌మెన్‌ సస్పెన్షన్‌

ముథోల్‌: ముథోల్‌ లైన్‌మెన్‌ హల్దార్‌ను సస్పెండ్‌ చేసినట్లు భైంసా డివిజన్‌ ట్రాన్స్‌కో డీఈఈ శ్రీనివాస్‌రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని ఓ రైతుకు మూడుబోర్లు ఉన్నప్పటికీ 12 బోర్లు ఉన్నట్లు సృష్టించి తప్పుడు సర్వే పంపించడంతో మూడు ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరయ్యాయి. అధి కారులు క్షేత్రస్థాయిలో పరిశీలించగా విష యం బయటకు వచ్చింది. ఏడీఏ లక్ష్మణ్‌ వి చారణ జరపడంతో డిపార్ట్‌మెంట్‌కు సుమా రు రూ. 6.30 లక్షల నష్టానికి కారకుడైనట్లు తేలింది. దీంతో లైన్‌మెన్‌ను సస్పెండ్‌ చేసి నట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు.

రాజరాజేశ్వర ఆలయంలో చోరీ

లక్ష్మణచాంద: మండలంలోని ఒడ్డెపెల్లి రాజరాజేశ్వరస్వామి ఆలయంలో చోరి జరి గింది. శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్య క్తులు ఆలయంలోని హుండీని పగుల గొట్టి అందులోని నగదు ఎత్తుకెళ్లారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆలయాన్ని సంద ర్శించి వివరాలు సేకరించినట్లు గ్రామస్తులు తెలిపారు.

ధన్నూర్‌లో రెండు దుకాణాల్లో..

బోథ్‌: మండలంలోని ధన్నూర్‌(బి) బస్టాండ్‌ లోని రెండు దుకాణాల్లో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఓ పాన్‌షాపులో రూ.3 వేల నగదుతో పాటు సిగరెట్‌ ప్యాకెట్లు, ఇతర సామగ్రి, పక్కనే ఉన్న మరో దుకాణంలో రూ.10 వేల నగదుతో పాటు పలు యంత్రాలను ఎత్తుకె ళ్లారు. దీనిపై పోలీస్‌ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు.

రిమ్స్‌లో బైక్‌ ..

ఆదిలాబాద్‌టౌన్‌: జిల్లా కేంద్రంలోని రిమ్స్‌ ఆస్పత్రిలో బైక్‌ చోరీ జరిగినట్లు టుటౌన్‌ ఏఎస్సై ముకుంద్‌రావు తెలిపారు. ఆయన వివరాల ప్రకారం ఆదిలాబాద్‌ రూరల్‌ మండ లంలోని లాండసాంగ్వికి చెందిన ఎలిశెట్టి లస్మన్న తన మనవడి ఆరోగ్యం బాగాలేకపో వడంతో మే 19న రాత్రి రిమ్స్‌ ఆస్పత్రిలో చేర్పించారు. ఉదయం చూసే సరికి వాహనం కనిపించకుండా పోయింది. చుట్టు పక్కల వెతికినప్పటికీ వాహనం కనిపించలేదు. దీం తో శనివారం బాధితుడు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

మఠంలో చోరీకి పాల్పడిన వ్యక్తి అరెస్టు

ఆదిలాబాద్‌టౌన్‌: ఆదిలాబాద్‌ పట్టణంలోని గోపాలకృష్ణ మఠంలో చోరీకి పాల్పడిన నిం దితుడిని వన్‌టౌన్‌ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై ఉదయ్‌ కుమార్‌ తెలిపారు. శుక్రవారం రాత్రి గోపాల కృష్ణ మఠంలో హుండీ పగులగొట్టి రూ.10 వేల నగదు అపహరించినట్లు ఆలయ ఈవో సోమాజీ శ్రీనివాస్‌ ఫిర్యాదు చేశారు. సీసీ ఫుటేజ్‌ పరిశీలించి నిందితుడి కోసం గాలించ గా రైల్వేస్టేషన్‌లో పట్టుబడ్డాడు. మహారాష్ట్ర లోని బద్రావతికి చెందిన శుభంవితల్‌ జాడేగా గుర్తించినట్లు ఎస్సై తెలిపారు. నిందితుడి నుంచి రూ.8,100 నగదు రికవరీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

క్రమశిక్షణతో పెంచారు



మంచిర్యాల టౌన్‌: మాది వరంగల్‌ జిల్లా హుజూరాబాద్‌ సమీపంలోని పోతిరెడ్డిపేట. మా అమ్మా నాన్నలు భారతి, దేవేంద ర్‌రెడ్డి. మానాన్న సీకేఎం కాలే జీలో ల్యాబ్‌ డెమానిస్ట్రేటర్‌గా పనిచేసి రిటైర్‌ అయ్యారు. మా అమ్మానాన్నల తం డ్రులు ఉన్నత చదువులు చదివిన వారే కావడంతో నన్ను, మా తమ్ముడిని చిన్న నాటి నుంచి చదువుపైనే పూర్తి ధ్యాస పెట్టే లా చూసేవారు. ఏ చిన్న తప్పు జరిగినా శిక్షించి మరోసారి చేయకుండా క్రమశిక్ష ణతో పెంచారు. మా తమ్ముడు మహేశ్‌రెడ్డి ఇంజనీరింగ్‌ చేసి అమెరికాలో సెటిల్‌కాగా నేను డాక్టర్‌నయ్యాను. ఇప్పటికీ మా నాన్నను చూస్తే నాకు భయంతో కూడిన భక్తి ఉంది.

– డాక్టర్‌ హరీశ్చంద్రరెడ్డి, ప్రభుత్వ జనరల్‌ ఆస్పత్రి సూపరింటిండెంట్‌


నాన్నే నా తొలి గురువు



పాతమంచిర్యాల: నా జీవితం లో మా నాన్నే నా తొలిగురువు. నా చిన్నతనం లోనే మా అమ్మ చంద్రకళ చనిపో వడంతో నాన్న కనపర్తి జానకి రాములు అన్నీ తానై నన్ను ఉన్నతస్థితికి తీసుకొచ్చారు. ఉద్యోగ రీత్యా కళాశాల లెక్చరర్‌ అయినా నాచదువు విష యంలో చాలా శ్రద్ధచూపేవారు. ఆయన నేర్పిన క్రమశిక్షణ, నడవడిక వల్లే నేను ఈ స్థాయిలో ఉన్నాను. నా మొదటి గురువు మానాన్నేనని గర్వంగా చెప్పుకుంటా.

– కే.విశ్వేశ్వర్‌, జిల్లా లీగల్‌ మెట్రాలజీ అధికారి, మంచిర్యాల

Happy Father's Day
నాన్నకు ప్రేమతో..



ప్రపంచంలో అందమైన పదం అమ్మ... మధురమైన పిలుపు నాన్న.. అమ్మ జన్మ నిస్తుంది. నాన్న జీవితాన్ని ఇస్తాడు. అమ్మ నిజం.. నాన్న నమ్మకం.. నవ మాసాలు మోసి తల్లి జన్మనిస్తే ...ఆ బిడ్డలను సాకి పెంచి పెద్ద చేయడానికి రెక్కలు ముక్కలు చేసుకుంటాడు తండ్రి. బిడ్డల కోసం తన సంతోషాలను త్యాగం చేసేది.. పిల్లల భవిష్యత్‌ కోసం పరితపించే వ్యక్తి నాన్నే.. బిడ్డలు ప్రయోజకులు అవుతుంటే తాను పడిన కష్టాలు మర్చిపోయి మురిసిపోయే నిస్వార్థజీవి. వంద మంది ఉపాధ్యాయులకు సమానమైన స్థాయి నాన్నది. అందుకే పితృ దేవోభవ అంటారు. నేడు ఫాదర్స్‌డే సంద ర్భంగా పిల్లల ఉన్నతి కోసం తమ జీవితాలను ధారబోసిన తండ్రులపై ప్రత్యేక కథనం.

బిడ్డల ఎదుగుదలకు నిచ్చెన..



నలుగురు కుమారులతో సత్తయ్య దంపతులు

బెల్లంపల్లి: బెల్లంపల్లి మండలం బుధాకుర్ధు గ్రామానికి చెందిన రిటైర్డు సింగరేణి కార్మికుడు వెంబడి సత్తయ్యకు నలుగురు కుమారులు, ఇద్దరు కూతుర్లు సంతానం. అక్షరజ్ఞానం తెలియని వాడైనా కొడుకులను ఉన్నతంగా చదివించాలని ఆరాటపడ్డాడు. తండ్రి ఆశలకు అనుగుణంగా డిగ్రీలు చేసిన కుమారులు ఒక్కొక్కరుగా ఉద్యోగయత్నాలు చేశారు. పెద్దకుమారుడు రమేశ్‌ పోలీసుశాఖలో కానిస్టేబుల్‌, రెండో కుమారుడు భీమేశ్‌ ఎస్సై (ప్రస్తుతం సీఐ), మిగతా ఇద్దరు సురేష్‌, సంతోష్‌ సింగరేణిలో క్లర్క్‌లుగా పని చేస్తుండడం తో సత్తయ్య పడిన శ్రమ సత్ఫలితాలు ఇచ్చింది. భూగర్భంలో దిగి 39 ఏళ్ల పాటు సింగరేణిలో చెమట చిందించిన సత్తయ్య వచ్చిన డబ్బును దాచుకోకుండా బిడ్డల భవిష్యత్‌ కోసం ఖర్చుచేశాడు. కుమారులు ఉద్యోగాలు చేస్తుండటంతో ఆ తండ్రి సంతోషానికి అవధుల్లేకుండా పోయాయి.

ప్రయోజకుల్ని చేశాడు..



కుమారులతో దాసరి భూలింగు

కుంటాల: కుంటాలకు చెందిన రైతు దాసరి భూలింగు, గజ్జవ్వ దంపతు లకు నలుగురు కుమారులు సంతానం. వారిని ఉన్నత చదువులు చదివించారు. పెద్ద కుమారుడు రమేశ్‌ ఉపాధ్యాయుడిగా, రెండో కుమా రుడు మహేందర్‌ మెదక్‌లోని బీవీఆర్‌ ఐటీ ఇంజనీరింగ్‌ కళాశాలలో ప్రొ ఫెసర్‌గా, మూడో కుమారుడు ధనుంజయ్‌ ఎండీ, ఫిజీషియన్‌గా, చిన్న కుమారుడు రాజలింగు బెంగళూర్‌లో సాఫ్ట్‌వేర్‌ ఇంజనీర్‌గా పనిచేస్తు న్నారు. కష్టపడి చదివించిన పిల్లలు ఉన్నత స్థాయిలో ఉండడం ఎంతో సంతోషంగా ఉందని భూలింగు సంతోషం వ్యక్తం చేస్తున్నాడు.

వాట్సాప్‌ వేదికగా వివాదం..!

• ఇరువర్గాలపై కేసులు నమోదు

భైంసాటౌన్‌: భైంసా మున్సిపల్‌ వైస్‌చైర్మన్‌ లక్ష్యంగా ఓ వాట్సాప్‌ గ్రూపులో పోస్టుల నేప థ్యంలో ఇరువర్గాల మధ్య వివాదం రేగడంతో ఇరుపక్షాలపై కేసులు నమోదు చేసినట్లు పట్టణ సీఐ డి రాజారెడ్డి తెలిపారు. పట్టణానికి చెందిన అన్సార్‌ అహ్మద్‌, ఆమెర్‌ అహ్మద్‌ అడ్మిన్లుగా ఉన్న ఓ వాట్సాప్‌ గ్రూప్‌లో పరోక్షంగా వైస్‌చై ర్మన్‌ను ఉద్దేశించి పోస్టులు చేయడంతో వివాదం రేగింది. ఈ క్రమంలో ఆమెర్‌ అహ్మద్‌, జాకీర్‌ అహ్మద్‌ తనకు ఫోన్‌ చేసి చంపుతామని బెదిరిస్తున్నారంటూ అన్సర్‌ అహ్మద్‌ శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కోర్టు అనుమతితో కేసు నమోదు చేయ గా శనివారం ఉదయం తహసీల్దార్‌ వద్ద బైండో వర్‌కు వెళ్తున్న క్రమంలో బస్టాండ్‌ వద్ద ఇరువ ర్గాల మధ్య గొడవ జరిగింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ఇరువర్గాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం రెండువర్గాల నుంచి నలుగురిని తహసీల్దార్‌ ఎదుట బైండోవర్‌ చేసినట్లు పేర్కొ న్నారు. ఇరుపక్షాల ఫిర్యాదుతో కేసులు నమో దు చేశామన్నారు. రెచ్చగొట్టే పోస్టులు పెడు తున్న మూడు వాట్సాప్‌ గ్రూపుల అడ్మిన్లపై ఐటీ యాక్ట్‌ ప్రకారం చర్యలు తీసుకుంటామ న్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే లా పుకార్లు వ్యాపింపజేసే వారిపై పీడీయాక్టు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఆదిలాబాద్‌రూరల్‌: 2024–2025 విద్యా సంవ త్సరానికి తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్‌ ఎడ్యుకేషనల్‌ ఇనిస్టిట్యూషన్స్‌ సొసైటీలో ఉద్యో గాల భర్తీకి నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు దుర్గం మ్యాన్‌ పవర్‌ సొసైటీ చైర్మన్‌ దుర్గం శేఖర్‌ ఒక ప్రకటనలో తెలిపారు. టీచింగ్‌, నాన్‌ టీచింగ్‌, స్టాఫ్‌ ఉద్యోగాలు ఉన్నా యన్నారు. పీజీటీ ఇంగ్లిష్‌, జేఎల్‌ బోటనీ, పీజీటీ ఫిజికల్‌ సైన్స్‌, ఇంగ్లిష్‌, టీజీటీ హిందీ, జేఎల్‌ జువాలజీ, జేఎల్‌ ఇంగ్లిష్‌, పీజీటీ ఇం గ్లిష్‌, టీజీటీ మ్యాథ్స్‌, జేఎల్‌ తెలుగు, స్టాఫ్‌ నర్సు, డిప్యూటీ వార్డెన్‌ పోస్టులు ఉన్నాయ న్నారు. ఈ నెల 17 నుంచి 19 లోగా జిల్లా కేం ద్రంలోని దుర్గం మ్యాన్‌ పవర్‌ సొసైటీకి దర ఖాస్తు చేసుకోవాలన్నారు.

భూకబ్జా వ్యవహారంలో స్వల్ప ఉద్రిక్తత



కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎస్సై విష్ణువర్ధన్‌

కైలాస్‌నగర్‌: ఆదిలాబాద్‌ పట్టణం కైలాస్‌నగర్‌లోని భూ కబ్జా వ్యవహారంలో శనివారం ఇరువర్గాల మధ్య స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. స్థలాన్ని పరిరక్షించాలని కాలనీ అభివృద్ధి కమిటీ నాయకు లు పోరాటం చేస్తుండగా ఆ స్థలం తమదేనంటూ మరో వర్గం వ్యక్తులు అక్కడికి చేరుకున్నారు. ఈ క్రమంలో ఇరువురి మధ్య మాటమాట పెరిగి గొడ వకు దారి తీసే పరిస్థితి ఏర్పడింది. సమాచారం తెలుసుకున్న మావల ఎస్సై విష్ణువర్ధన్‌ తన సిబ్బం దితో సంఘటన స్థలానికి చేరుకుని ఇరు వర్గాలను సముదాయించారు. రెండు రోజులు సెలవు ఉన్నం దున ఇరువర్గాలు శాంతియుతంగా ఉండాలని మం గళవారం ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసు కునేలా చూస్తామనడంతో గొడవ సద్దుమణిగింది.

అనుమానం పెనుభూతమై ..

• భార్యను కడతేర్చిన భర్త
• నిందితుడి రిమాండ్‌
• ఆదిలాబాద్‌ జిల్లా కేంద్రంలో ఘటన

ఆదిలాబాద్‌టౌన్‌: అనుమానం పెనుభూతంగా మారి ఓ నిండు ప్రాణాన్ని బలిగొన్న ఘటన ఆదిలా బాద్‌ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. మొదటి భార్య ఉన్నప్పటికీ ప్రేమించి మరో మహిళను పెళ్లా డిన వ్యక్తి చివరకు ఆమెను కడతేర్చాడు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు రెండు రోజుల్లోనే కేసు మిస్టరీని ఛేదించి నిందితుడిని కటక టాల్లోకి పంపించారు. జిల్లా కేంద్రంలోని టూటౌన్‌ లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశం లో డీఎస్పీ ఎల్‌.జీవన్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. ఈ నెల 13న ఉదయం 10గంటల సమయంలో మున్సిపల్‌ జవాన్‌ సాయికృష్ణ.. ఓ మహిళ మృతదే హాన్ని ఖుర్షీద్‌నగర్‌లోని మమత జిన్నింగ్‌ మిల్‌ సమీపంలో గమనించి పోలీసులకు సమాచార మిచ్చారు. టూటౌన్‌ సీఐ అశోక్‌ సిబ్బందితో అక్క డికి చేరుకొని గుర్తు తెలియని మహిళ మృతదేహం గా కేసు నమోదు చేశారు. సీసీ ఫుటేజీలు పరిశీలిం చి జిన్నింగ్‌ వైపు వెళ్లిన ఆటో వివరాలపై ఆరా



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ జీవన్‌రెడ్డి

తీశారు. సోషల్‌ మీడియాతో పాటు పత్రికల్లో వార్త లు రావడంతో మృతురాలు భారతి అలియాస్‌ సల్మాగా మృతురాలి తల్లి సుభద్రబాయి, సోదరి అనసూయ గుర్తించారు. ఈ క్రమంలో ఆరా తీయ గా.. ఈమె మహారాష్ట్రలోని శివాని గ్రామానికి చెం దినట్లు తెలిసింది. పదేళ్ల క్రితం జిన్నింగ్‌ మిల్లులో పని చేయడానికి జిల్లా కేంద్రానికి వచ్చారు. ఈ క్రమంలో అదే జిన్నింగ్‌ మిల్లులో పనిచేస్తున్న ఖలీల్‌ తో ప్రేమ వ్యవహారం సాగింది. దీంతో ఆమెను రెం డో పెళ్లి చేసుకున్నాడు. ఎస్టీ నాయక్‌పోడ్‌ కులానికి చెందిన మృతురాలు ముస్లింగా మారింది. ఇది వరకే మొదటి భార్య ఉండగా ఆమెకు నలుగురు సంతానం. కొంత కాలం మొదటి, రెండో భార్యతో కలిసి సాఫీగా ఉన్నప్పటికీ తర్వాత ఏర్పడ గొడవల కారణంగా మొదటి భార్య పుట్టింటికి వెళ్లిపోయిం ది. అప్పటి నుంచి వీరు కలిసి జీవిస్తున్నారు. అయితే కొంత కాలంగా ఆమెపై అనుమానం పెం చుకున్నాడు. ఇంట్లో తరచూ గొడవలు రావడంతో ఆమె ఈ ఏడాది మార్చి నెలలో ఇంటి నుంచి మహారాష్ట్రకు వెళ్లిపోయింది. భర్త ఖలీల్‌ టూటౌన్‌ లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్‌ కేసు నమోదు చేశారు. మహారాష్ట్ర నుంచి ఆమెను తీసుకువచ్చిన పోలీసులు తన తల్లి, సోదరికి అప్పజెప్పారు. భర్త వెంట ఉండేందుకు ఆమె నిరాకరించింది. వారిని ఒప్పించి కాపురానికి తీసుకెళ్లాడు. 12న రాత్రి ఇం టికి వెళ్లిన సమయంలో ఇంటి నుంచి ఎవరో వ్యక్తి తనను చూసి పారిపోయాడని వేధిస్తూ కర్రచెక్కతో దాడికి పాల్పడ్డాడు. శరీరంపై తీవ్ర గాయాలైన ఆమె మృతి చెందింది. తన ఆటోలో మృతదేహాన్ని రోడ్డు పక్కన పడేశాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసు లు ఇంటికి వెళ్లి చూడగా నిందితుడు పరారీలో ఉన్న ట్లుగా గుర్తించారు. ఆ తర్వాత నిందితుడిని శనివారం అదుపులోకి చేసుకుని రిమాండ్‌కు పం పించారు. నిందితుడి నుంచి ఆటోతో పాటు దాడికి పాల్పడిన కర్రచెక్కను, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసు కున్నారు. సమావేశంలో వన్‌,టూ టౌన్‌ సీఐలు సత్యనారాయణ, అశోక్‌, ఎస్సైలు లాల్‌సింగ్‌ నాయక్‌, నారాయణ తదితరులున్నారు.



ఒకరిపై కేసు నమోదు

లక్ష్మణచాంద: విద్యుత్‌ తీగలు ఏర్పా టు చేసి గేదె మృతికి కారణమైన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సుమలత తెలిపారు. మండలంలోని కనకాపూర్‌కు చెందిన పిండి వినోద్‌ గ్రామ శివారులోని తన వ్యవసాయ చేనులో విద్యుత్‌ తీగలు అమర్చడం తో శుక్రవారం అటుగా వెళ్లిన గేదె విద్యుత్‌ షాక్‌ తగిలి మృతి చెందింది. గేదె యజమాని మహేందర్‌ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మద్యానికి బానిసై ఆత్మహత్య

కుభీర్‌: మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మ హత్య చేసుకున్న సంఘటన మండ లంలో చోటు చేసుకుంది. ఎస్సై పీ.ర వీందర్‌ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పార్డి(బి) గ్రామానికి చెందిన కొంగర్ల లక్ష్మణ్‌ (55)కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. శనివారం మధ్యాహ్నం మద్యం సేవి ంచి ఇంట్లో దూలానికి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



అనారోగ్యంతో తండ్రి.. పాముకాటుతో తల్లి..

• ఇద్దరి మృతితో అనాథలుగా మారిన ఇద్దరు చిన్నారులు

తాంసి: మూడేళ్లక్రితం అనారోగ్యంతో తండ్రి.. శుక్ర వారం పాముకాటుతో తల్లి మృతి చెందడంతో ఇద్దరు చిన్నారులు అనాథలుగా మిగిలారు. భీంపూ ర్‌ మండలంలోని కైరిగూడకు చెందిన పెందూర్‌ అ నిల్‌, లక్ష్మి దంపతులు తమకున్న వ్యవసాయ భూ మిలో పనులు చేసుకుంటూ జీవించేవారు. వారికి కుమారుడు, కుమార్తె సంతానం. మూడేళ్ల క్రితం అ నారోగ్యానికి గురికావడంతో అనిల్‌ మృతి చెందా డు. కుటుంబ భారాన్ని లక్ష్మి తనపైనే వేసుకుని త మకున్న భూమిలో పనులు చేసుకుంటూ పిల్లలను పోషిస్తుంది. ఈ క్రమంలో శుక్రవారం మధ్యాహ్నం ఇంటివద్ద పెరట్లో పనులు చేసుకుంటూ ఉండగా పాము కాటు వేసింది. అంబులెన్స్‌లో ఆస్పత్రికి తర లించే క్రమంలో పరిస్థితి విషమించి మృతి చెందిం ది. తల్లిదండ్రుల మృతితో కుమార్తె నవ్యశ్రీ, కుమా రుడు రిషిక్‌ అనాథలుగా మారారు. వయోభారంతో ఉన్న తాత గంభీర్‌ పిల్లలను సంరక్షించే పరిస్థితిలో లేదు. నవ్యశ్రీ నార్నూర్‌ మండలంలోని మాన్కాపూ ర్‌లో ఏడో తరగతి, రిషిక్‌ లోకారిలో ఐదో తరగతి చదువుతున్నా డు. మానవతావాదు లు, ప్రభుత్వం సైతం స్పందించాలని స్థాని కులు కోరుతున్నారు.



అనాథలైన నవ్యశ్రీ, రిషిక్‌

దుండగులను కఠినంగా శిక్షించాలి

• ఫాస్ట్‌ట్రాక్‌ కోర్టు ఏర్పాటు చేయాలి • బోథ్‌ ఎమ్మెల్యే అనిల్‌ జాదవ్‌



కలెక్టర్‌కు విన్నవిస్తున్న మృతుని తల్లిదండ్రులు, ఎమ్మెల్యే

కైలాస్‌నగర్‌: నార్నూ ర్‌ మండలం నాగల్‌కొండకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యా యుడు జాదవ్‌ గజానంద్‌ను హత్యచేసిన దుండగులను కఠినంగా శిక్షించా లని బోథ్‌ ఎమ్మెల్యే అనిల్‌ జాదవ్‌ డిమాండ్‌ చేశారు. శనివారం మృతుని తల్లిదండ్రు లు, కుమారుడు, గ్రామస్తులు పెద్దసంఖ్యలో జిల్లా కేంద్రానికి తరలివచ్చారు. కలెక్టర్‌ రాజర్షి షాను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుని భార్య పక్కా ప్రణాళికతో సుపారి ఇచ్చి హ త్యచేయిం చిందన్నారు. ఆస్తులన్నీ తన పేరిట రిజి స్ట్రేషన్‌ చేసుకోవడంతో పాటు ఎల్‌ఐసీ బాండ్లను తన పేరిట పొందిందన్నారు. వాటిని కుమారిడి పే రిట రిజిస్ట్రేషన్‌ చేసి ఇవ్వాలని, కుటుంబంలో ఒకరి కి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కలెక్ట ర్‌కు విన్నవించారు. దుండగులకు కఠిన శిక్షపడేలా ఫాస్ట్‌ ట్రా క్‌ కోర్టును ఏర్పాటు చేసి విచారణ జరిపించాలని కో రారు. ఇందుకు కలెక్టర్‌ స్పందిస్తూ దీనిపై జిల్లా ఎ స్పీకి రాస్తానని భరోసానిచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫాస్ట్‌ ట్రాక్‌ కోర్టును ఏర్పా టు చేయని పక్షంలో వేలాది మందితో కలెక్టర్‌ కా ర్యాల యాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఇ లాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్‌ చేశారు.